01ATP02F_01ATP02F.qxd 02-07-2024 PM 10:21 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 03 జూలై 2024 పేజీలు : 04

వైద్యులకు కూడా క్రీడలు అవసరం.. వారికి మానసిక ఒత్తిడి ఉంటుంది

- వికాస్ భారత్ స్పోర్ట్స్ఎస్ట్-2024ను ప్రారంభించిన ఎమ్మెల్యే
- క్రికెట్ బ్యాట్ పట్టిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- వైద్యులతో కలసి సరదాగా క్రీడల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, జూలై 1 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడేది వైద్యులని, అయితే వారికి కూడా విధి నిర్వహణలో మానసిక ఒత్తిడి ంటుందని, వారికి కూడా క్రీడలు అవసరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ అన్నారు. నగరంలోని పిటిసి మైదానంలో వికాస్ భారత్ స్పోర్ట్స్ ఫెస్ట్-2024 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యాధికారులు, ఇతర ప్రముఖులు, టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోటీలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి క్రికెట్ ఆడి.. అందర్నీ ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడు తూ.. క్రీడలతోనే మానసిక ఉల్లాసం కల్గుతుందన్నారు. ఈ క్రీడలు సుమారు నెల రోజులకుపైగా జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయిలో ఆడటానికి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఓ క్రికెట్ జట్టును ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. క్రీడలు ప్రోత్సహించేందుకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, డాక్టర్లు ప్రవీణ్, వరదరాజులు, శంకర్ నారాయణ, సునీత, రజిత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మి నరసింహులు, బిసి సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న, టిడిపి నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ ఆడి డాక్టర్లను ఉత్సాహ పరుస్తున్న ఎమ్మెల్యే

వైసీపి సభ్యత్వానికి రాజీనామ చేసిన జడ్పీటీసి ప్రభావతి

-ఇదేబాటలో పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు

జడ్పిటీసి ప్రభావతి

బ్రహ్మసముద్రం, జూలై 02 ప్రభాతవార్త,

బ్రహ్మసముద్రం జడ్పిటీసి ప్రభావతమ్మ వైసీపి సభ్యత్వానికి రాజీనామ చేసినట్టు పత్రికా ప్రకటనద్వారా తెలిపారు. జడ్పిటీసి మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వంలో ప్రజలకు సేవచేయలేని పరిస్థితిని తెచ్చారని అన్నారు. నన్ను నమ్ముకొని ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు సేవచేయాలన్న నాకోరికకు అను గుణంగా ప్రజాసేవచేయడానికి కనీస నిదులు ఇవ్వకుండా చేశారని అన్నారు. తన రాజీనామాను పార్టీకి పంపానని అన్నారు.

పదవీ విరమణోత్సవం

- సరికొత్త సంప్రదాయానికి జిల్లా కలెక్టర్ శ్రీకారం
- ఇంతకు ముందెన్నడూ లేని విధంగా సామూహిక పదవీ విరమణ కార్యక్రమం నిర్వహణ
- స్ఫూర్తిదాయకం.. జిల్లా కలెక్టర్ నిర్ణయం
- పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సిబ్బంది సేవలు ఎంతో అమూల్యమైనవి
- జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ .వి ఐఏఎస్
- పదవి విరమణ పొందిన వారికి ఘన సన్మానం, శాలువా, ఒక మొక్క మెమొంటో అందజేత

పదవి విరమణ పొందిన అధికారులు సిబ్బందితో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ తదితర జిల్లా అధికారులు

సమావేశంలో జిల్లా కలెక్టర్‌ను సన్మానిస్తున్న డిఆర్ఓ రామకృష్ణారెడ్డి

అనంతపురం, జులై 2 ప్రభాతవార్త బ్యూరో

.ప్రతి ఉద్యోగ జీవితంలో చివరకు పదవీ ఈవిరమణ అనేది తప్పనిసరి. ఇప్పటి వరకు పదవీ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి వారి కార్యాలయంలోనే ఉద్యోగ విరమణ చేయాల్సి వచ్చేది. అలా కాకుండా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వినూత్నంగా ఆలోచించి సరికొత్త సంప్రదాయానాఇకి శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి, ఐఏఎస్ ఒక స్ఫూర్తిదాయకమైన నిర్ణయం తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో ప్రతినెల ఉద్యోగ విరమణ పొందుతున్న వారందరికీ జిల్లా కలెక్టరేట్‌లోనే సన్మాన కార్యక్రమం చేయాలని నిర్ణయించారు. అనుకున్న వెంటనే దాన్ని ఆచరణలో పెట్టారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో పదవీ విరమణ పొందిన 70 మంది జిల్లా అధికారుల న ఉంచి కింది స్థాయి అటెండర్, సిబ్బంది వరకు ఉద్యోగులకు సామూహిక పదవి విరమణోత్సవం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. దీంతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మా జీవితంలో చిరకాలం గుర్తుండిపోయే సందర్భంఅంటూ జిల్లా కలెక్టర్ నిర్ణయం స్ఫూర్తిదాయకం అంటూ చప్పట్లతో అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం రాత్రి జిల్లాలో రెండు నెలలుగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆత్మీయ అభినందన సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

సేవలు ఎంతో అమూల్యమైనవి : జిల్లా కలెక్టర్ : ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి జీవితంలో ఉద్యోగంలో చేరిన రోజు, పదవీ విరమణ చేసి కార్యాలయం నుంచి ఇంటికి వెళ్లిన రోజు ఎంతో ముఖ్యమైనవన్నా రు. అలాంటి ముఖ్యమైన పదవి విరమణ కార్యక్రమాన్ని మంగళవారం సామూహికంగా నిర్వహిస్తున్నామని, ఇది ఎంతో పవిత్రమైన పని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది సుదీర్ఘమైన సేవ అని, ఉద్యోగంలో ప్రతి ఒక్కరు సేవలు అమూల్యమైనవన్నారు. ప్రతి ఒక్కరి సేవ గుర్తించేందుకు జిల్లా అధికారుల నుంచి కింది స్థాయి అటెండర్, సిబ్బంది వరకు పదవీ విరమణ పొందిన వారికి జిల్లా కేంద్రంలో సన్మాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. 30 ఏళ్లకుపైగా అన్ని ర కాల అనుభవాలు ఎదుర్కొన్న వారికి సన్మానం చేయడం మంచి కార్యక్రమం అన్నారు. జిల్లా కేంద్రంలో ఇది మొట్టమొదటి కార్యక్రమమని, పదవీ విరమణ చేసిన తరువాత వారు వచ్చిన కార్యాలయాల వద్ద తిరగాల్సిన అవసరం లేకుండా చూసేలా, ఉద్యోగ విరమణ రోజేనే వారి పెన్షన్‌కార్యక్రమం హ్యాండోవర్ చేసేలా, జిపిఎఫ్ స్పాట్ పేమెంట్ అయ్యేలా, పెన్షన్ ప్రపోజల్ వెంటనే పంపుతామన్నారు. పదవీ విరమణపొందిన వారి స్థానంలో మరొకరిని వెంటనే నియమించాలని ఆయా శాఖల అధజకారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈఓ మైఖోమ్ నిదియా దేవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎ న్నడూ లేని విధంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సామూహిక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించడం ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు.

పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం.. శాలువా, ఒక మొక్క మెమెంటో అందజేత :

ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దారు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలుపుకుని మొత్తం 70 మందిని జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. వారంతా కూర్చున్న చోటుకే జిల్లా కలెక్టర్ వెళ్లి వాళ్లందరికీ శాలువా, ఒక మొక్క మెమొంటో అందజేశ్శారు. అనంతరం కలెక్టర్ వారందరితో గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం జిల్లా కలెక్టర్‌ని నగరపాలక సంస్థ కమిషనర్, జిల్లా పరిషత్ సీఈఓ, డిఆర్ఓలు శాలువా కప్పి మెమొంటో అందజేసి సన్మానించారు. అనంతరం నగర పాలక సంస్థ కమిషనర్‌ని, జడ్పి సీఈఓని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, కలెక్టరేట్ ఏఓ అంజన్, బాబు, జిల్లా మలేరియా అధికారి ఓబులు, పదవీ విరమణ పొందిన డిప్యూటీ కలెక్టర్లు వర ప్రసాద్, శంకరయ్య, పిఆర్ ఎస్ఈ ఎర్రిస్వామి, పదవీ విరమణపొందిన తహశీల్దారు నాగభూషణం, ఎంపిడిఓలు సుధాకర్‌బాబు, కమల్ భాషా, ఏపిఆర్ఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కుళ్లాయప్ప, ఇతర పదవీ విరమణ పొందిన వివిధ శాఖల అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్‌కి ఏపియుడబ్ల్యూజే వినతిపత్రం

- సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వినోద్‌కుమార్

కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న ఏపియుడబ్ల్యూజే నేతలు , కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏపియుడబ్ల్యూజే నేతలు

అనంతపురం, జులై 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై ఏపియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ప్రయ్యావుల ప్రవీణ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సమస్యలపై కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో కొన్నే ళ్లుఆ అమలు అవుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విధ్య ఈ సంవత్సరం కొనసాగించాలని ఈ సందర్భంగా యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. కొడిమి జర్నలిస్టు కాలనీలో నెలకొన్న సమస్యలపైన కలెక్టర్‌కు వివరించారు. పట్టాలు పొందినప్పటికీ ఇప్పటి వరకు చాలా మంది పట్టాలు గ్రాంట్ రికార్డు లో నమోదు కాకపోవడం సహా కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరి ంచా లని కోరారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రెస్ క్లబ్ సమస్యలు పరి ష్కరించాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వినో ద్‌కుమార్ త్వరలోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపియూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్య క్షులు భోగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుఫ్ బాషా, చలపతి, చౌడప్ప, శ్రీనివాసులు, భూమిరెడ్డి, మల్లేష్, ట్రిక్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవి ఒక నిప్పు కణిక

- ఆయన పోరాటాన్ని, త్యాగాన్ని తెలుగుజాతి మర్చిపోదు
- పరిటాల రవి లక్షణాలను శ్రీరామ్ పుణికి పుచ్చుకున్నాడు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు
- వెంకటాపురంకి వచ్చిన మంత్రులు సత్యకుమార్, సవిత
- ఘన స్వాగతం పలికిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- పరిటాల ఘాట్ వద్ద నివాళులు.. మంత్రుల రాకతో సందడి

పరిటాల రవి ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

రామగిరి, జులై 2 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన పరిటాల రవి ఒక నిప్పు కణిక లాంటి వారని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. సత్యకుమార్తఓపాటు బిసి సంక్షేమశాఖ మంత్రి కురుబ సవిత పరిటాల స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపు రంలో పర్యటించారు. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మంత్రులకు ఘన స్వాగ తం పలికారు. ముందుగా వారు గ్రామం లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం పరిటాల ఘాట్‌ను సందర్శించారు. అక్కడ పరిటాల రవికి ఘనంగా నివాళులు అర్పించారు. ఘాట్‌లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను పరిశీలిస్తూ.. పరిటాల రవి జీవితంలో జరిగిన సం ఘటనలను ఆసక్తిగా తెలుసుకున్నారు. అనంతరం వారు పరిటాల నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొన్నారు. పరిటాల కుటుంబ సభ్యులతో కలసి చాలా సేపు గడిపారు. మంత్రుల రాకతో గ్రామంలో ఒక సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ.. పరిటాల రవి అంటే ఒక వ్యక్తి కాదని.. ఆయన ఒక వ్యవస్థ లాగా బ్రతికారన్నారు. పెత్తందారులు, భూ స్వాములకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ మర్చి పో లేమన్నారు. ఆయన జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల కోసం పని చేశారన్నారు. రాజకీయా ల్లోకి వచ్చిన తర్వాత కూడా సరికొత్త ఒరవడితో ముందుకెళ్లారన్నారు. ధర్మవరం లో అరాచక శక్తులతో పోరాడి ప్రజలకు అండగా నిలిచారన్నారు. అందుకే నేటికీ ధర్మవరంలో పరిటాల రవి పేరు చెబితే.. ఒక చిరునవ్వు, ధైర్ య ం కనిపిస్తాయన్నారు. ఆయన పెనుకొండ, ధర్మవరం, రాప్తాడు ప్రజల కోసం ఎంతో చేశారన్నారు. ఆయన లక్షణాలను పరిటాల శ్రీరామ్ పుణికి పుచ్చు కున్నారన్నారు. రవి బాటలోనే శ్రీరామ్ నడుస్తూ ప్రజలకు అండగా నిలబడ్డారన్నా రు. శ్రీరామ్ చిన్న వయస్సులోనే విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ధర్మవరం, రాప్తాడు ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

మా గ్రామానికి ఆసుపత్రి కావాలి.. మంత్రి సత్యకుమార్‌కు వినతి

.వెంకటాపురం గ్రామానికి వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు గ్రామస్తులు ఆసుపత్రి కావాలంటూ వినతిపత్రం అందజేశారు. తమ గ్రామానికి సమీపంలో ఉన్న నసన కోటలో ఆసుపత్రి ఉన్నా.. అక్కడ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదన్నారు. వైద్యం కోసం ఎటు చూసినా 15 కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. అందుకే తమ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఇక్కడ ఆసుపత్రి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని సత్యకుమార్ హామీ ఇచ్చారు.

శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న మంత్రి

శ్రీ సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్‌గా టి.ఎస్.చేతన్

టిఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, జులై 02, ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీ సత్యసాయి జిల్లాకు నూతన కలెక్టర్‌గా గతంలో ఇక్కడ సంయుక్త కలెక్టర్‌గా పని చేసిన టి.ఎస్.చేతన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లా రెండవ కలెక్టర్‌గా పని చేస్తున్న అరుణ్‌బాబును పల్నాడు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో రాష్ట్ర రెవెన్యూ (ఎక్సైజ్) బివరేజెస్ కార్పోరేషన్ (ప్రానీయాల సంస్థ) మేనేజింగ్ డైరెక్టర్‌గా టి.ఎస్.చేతన్‌ను ఇక్కడకు బదిలీ చేయడం జరిగింది. ఈయన గతంలో ఇక్కడ సంయుక్త కలెక్టర్‌గా పని చేసిన అనుభవం ఉండడంతో ఉత్తమ పాలన అందిస్తారన్న ఆశాభావాన్ని ఉద్యోగులు, రాజకీయ, వామపక్ష నాయకులు, ప్రముఖులు వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్‌లో మంగళవారం సాయంత్రం పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, అధికారులకు ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిగినందుకు కలెక్టర్, ఇతర జిల్లా అధికారులను కూడా నిర్వాహకులు సన్మానిస్తున్న దృశ్యాలు

అనంతపురంలోని రెవెన్యూ భవన్‌లో మంగళవారం సాయంత్రం పదవీ విరమణ పొందిన జిల్లా అధికారులను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తదితర జిల్లా అధికారులు

బోరంపల్లి గ్రామంలో టిడిపిలోకి చేరిన గోపాలరెడ్డి

కళ్యాణదుర్గం టౌన్, జులై 2 ప్రభాతవార్త

పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

మండలంలోని బోరంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాలరెడ్డి, కుమారుడు బీమారెడ్డి, మాజీ ఆర్మీ జవాన్, రామాంజినరెడ్డి మంగళవారం ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి పార్టీ కండువా వేసుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు నాయకత్వం నచ్చి తాము పార్టీలోకి చేరమని ఆయన నాయకత్వంలో గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోరెపల్లి మల్లికార్జున, పాపంపల్లి మల్లికార్జున, ఎర్రిస్వామి, మల్లయ్య, ఉమేష్, గోపాల్, రామాంజినేయులు, గంగాధర్, నారాయణ, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థుల ఆరోగ్యం జాగ్రత్త

కళ్యాణదుర్గం టౌన్, జులై 2 ప్రభాతవార్త

సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని నారాయణ స్కూల్‌లో ఆరోగ్యం జాగ్రత్త అనే శీర్షిక పైన మంగళవారం ఉదయం డాక్టర్ ఎన్‌వికె రాయల్ ఆధ్వర్యంలో దైనందిక జీవితంలో ఈ కంప్యూటర్ కాలంలో పిల్లలు ఆరోగ్యం పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో మెరుగ్గా ఆటల్లోను, చదువుల్లోను రాణించడానికి వీలు పడుతుందో వాటి గురించి క్లుప్తంగా పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్‌వికె రాయల్ డాక్టర్‌కు స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ హిద్దు, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

విధ్యార్థులతో కలిసి భోజనం చేసిన డీసిఓ

బ్రహ్మసముద్రం జూలై 02 ప్రభాతవార్త,

మండంలోని అబెద్కర్ గురుకుల పాఠశాలను డీసిఓ మురళీక్రిష్ణ అకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాల విధ్యార్థులకు ఉపాధ్యాయులు అందింస్తున్న భోధనను విధ్యార్థులను అడిగితెలుసుకొన్నారు అనంతరం విధ్యార్థులకు అందిస్తున్న భోజనంను పరిశీలించారు అనంతరం విధ్యార్థులతో కలిసి భోజనం చేశారు అనంతరం వంటగధిని పరిశీలించారు వంటగదిలో ఎప్పటికప్పుడు శుబ్రం చేసుకోవాలని అన్నారు.విధ్యార్థులకు సీజనల్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

వెల్ఫేర్ అసిస్టెంట్ పెన్షన్ సొమ్ము స్వాహా

శెట్టూరు, జులై 1 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని గ్రామ సచివాలయంలో పని చేసే వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున పెన్షన్ సొమ్ము స్వాహా చేసిన సంఘటన వెలుగు చూసింది. లబ్దిదారులకు ఇవ్వాల్సిన పెన్షన్‌సొమ్మును కాజేసినమల్లికార్జునను లబ్దిదారులు నిలదీశారు. సుమారు 100మంది లబ్దిదారులకు పెన్షన్ సొమ్ము ఇవ్వలేదని తెలుస్తోంది. అందులో 30 మంది లబ్దిదారులు వేలిముద్రలు తీసుకుని వారికి పెన్షన్ సొమ్మును అందజేయలేదని ఎంపిడిఓ నరసింహమూర్తికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలా సుమారు 7 లక్షల వరకు పెన్షన్ సొమ్ము స్వాహా చేసినట్లు తెలుస్తోంది. ఫిర్యాదు మేరకు స్పందించిన ఎంపిడిఓ క్షేత్రస్థాయిలో లబ్దిదారులను తెలుసుకొని విచారించి మల్లికార్జునపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. లబ్దిదారుల పెన్షన్ సొమ్మును ఇమ్మని అడగగా బాధ్యత ఉద్యోగి ఎటువంటి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై స్థానిక ప్రజా ప్రతినిధులు లబ్దిదారులు చివర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పై అధికారులు స్పందించి ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ సొమ్మును మాకు అందజేయాలని కోరారు.

పెన్షన్ పంపిణీ విజయవంతం అభినందనలు తెలిపిన నాయకులు

అభినందనలు తెలిజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 2 ప్రభాతవార్త

19వ వార్డు 18వ వార్డు 17వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సచివాలయం ఉద్యోగస్తులు అందరూ కలిసి తెలుగుదేశం పార్టీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి పథకాన్ని మన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రాబు ఆధ్వర్యంలో సోమవారం జులై 1తేదిన ఉదయం 6 గంటలకు ప్రతి ఒక్క పింఛన్ ఇంటింటికీ 7వేలు పింఛన్ అందిస్తూ 98 శాతం తమ విధులు సక్రమంగా నిర్వహించడం అందుకు కృతజ్ఞతగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఈ రోజు సచివాలయం సిబ్బందిని సన్మానించారు. సంతోష:గా స్వీట్ బాక్సు, ఫ్రూట్స్ అందజేయడం జరిగింది. అందరూ కలిసి స్వీట్స్ పంచుకుని అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ భూములు దళితులకు ఇవ్వాలి

- దేవాదాయశాఖ అధికారులకు విన్నవించిన ఎంఆర్‌పీఎస్

ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త

జూనియర్ అసిస్టెంట్ నాగరాజుకు వినతిపత్రం అందిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన భూమిని భూమిలేని నిరుపేద దళితులకు లీజుకు ఇవ్వాలని ఎంఆర్‌పీఎస్ (దండోరా) జిల్లాఅధ్యక్షుడు యం.రాజు, ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి, పార్లమెంటు అధ్యక్షుడు హెచ్.వెంకటేశులు, నియోజకవర్గ అధ్యక్షుడు యం.రామాంజినేయులు, తాలుకా అధ్యక్షులు జె.చెన్నప్ప డిమాండ్ చేశారు. మంగళవారం వారు పట్టణంలోని గవిమఠం ప్రాంగణంలోగల దేవాదాయశాఖ సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో సిబ్బందికి ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి చెందినభూమి తమదని కొందరుస్వార్థపరులు కోర్టు చుట్టూ తిరుగుతున్నారని ఈ మధ్య కాలంలోనే కోర్టు సదరు భూమి దేవాలయంకు సంబంధించినదని తీర్పుఇవ్వడం జరిగిందన్నారు. ఈభూమిని ఎంతోమంది భూమిలేని నిరుపేద దళితులకు ఎటువంటి టెండరు పిలవకుండా గుత్త లరూపంలో డబ్బులు కట్టించుకొని భూములుఇవ్వాలన్నారు. టెండర్లనుపిలిచి ఉన్నవాళ్లకే భూములు కట్టబెట్టాలనిచూస్తే దండోరాఆధ్వర్యంలో దేవాదాయశాఖ కార్యాలయంను ముట్టడిస్తామని ఈ విషయమై దేవాదాయశాఖ కమీషనర్ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఎన్.సురేష్, యం.రామకృష్ణ, బి.మారెన్న, రాముడు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

కరపత్రాలను చూపుతున్న విద్యార్థి సంఘం నాయకులు

హిందూపురం టౌన్, జూలై 2 ప్రభాతవార్త

ఈ నెల 4వతేదీన దేశవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి కోరారు. మంగళవారం పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసిందని కేంద్ర, రాష్ట్ర యొక్క విద్యా హక్కులను కాలరాస్తోందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలని పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పరీక్షల్లో నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు జైచంద్ర, తరుణ్, జస్వంత్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మతల్లి ఆలయ గోపురానికి కలశాలు వితరణ

లేపాక్షి, జూలై 2 ప్రభాతవార్త

కలశాలను అందచేస్తున్న దృశ్యం

మండలంలోని కొండూరు గ్రామంలో వెలసిన శ్రీగంగమ్మతల్లి దేవాలయం గోపురానికి అవసరమైన కలశాలను కొండూరు వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం వితరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాలకు, ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గంగమ్మతల్లి ఆలయానికి కలశాలను ఆలయ కమిటీ సభ్యులకు అందచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, కమిటీ సభ్యులు ఎర్రపరెడ్డి, బాబురెడ్డి, శివప్ప, ఈశ్వరప్ప, నాగేష్, శివశంకర్, బాలాజీ, మురళి, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి దౌర్జన్యకాండకు నిరసనగా 4న ఉరవకొండలో ధర్నా

- వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలి
- హాజరుకానున్న వై.విశ్వేశ్వరరెడ్డి, తలారి రంగయ్య, శంకర్ నారాయణ
- విలేఖరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ యం.నరసింహులు తదితరులు

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుండి ఉరవకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దౌర్జన్యాలు, దాడులను చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడాన్ని నిరశిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకై ఈనెల 4వ తేదీన గురువారం ఉరవకొండ పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ఎంపీపీ యం.నరసింహులు, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కౌడిగి గోవిందు, వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలోని కవితా హోటల్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు నిర్వహించే ధర్నా కార్యక్రమానికి మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్‌నారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య జిల్లాలోని పార్టీ ఇతర ముఖ్యనాయకులు హాజరవుతార న్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఐదేళ్ళు కొనసాగిన సంక్షేమం, అభివృద్ధి పాలన, నేడు చంద్రబాబునాయుడు పాలనలో కొనసాగుతున్న విధ్వంసం, దౌర్జన్య పాలనవల్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెలరేగుతున్న అలజడి, అశాంతి, శాంతి భద్రతల విఘాతం గూర్చి ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్‌సీపీ శ్రేణులెవరూ భయపడవద్దని ధైర్యంగా ప్రతిఘటించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దామన్న భరోసా ఇవ్వడానికే ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోరుకునేవారు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- పెన్నహోబిళంవద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కేఎస్ ఆర్టీసీ బస్సు

ఉరవకొండ, జూలై 2 ప్రభాతవార్త

పెన్నహోబిళంవద్ద జాతీయ రహదారిలో స్కూటర్‌ను ఢీకొన్న కేఎస్ ఆర్టీసీ బస్సు దృశ్యం

మండల పరిధిలోని పెన్నహోబిళం గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతపురం నగరానికి చెందిన రాజశేఖర్ (26) అనే వ్యక్తి మృతి చెందాడు. ఓబులేసు అనే వ్యక్తి గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే...ఉదయం లక్ష్మినరసింహస్వామి దర్శనానికై బస్సులో పెన్నహోబిళానికి వచ్చిన రాజశేఖర్, గీత దంపతులు దర్శనానంతరం ఆలయానికి వచ్చిన వరసకు చిన్నాన్న అయిన ఓబులేసు స్కూటర్‌లో అనంతపురానికి బయలుదేరారు. వారి స్కూటర్ ఆలయం వద్ద నుండి జాతీయ రహదారిపైకి రాగానే అనంతపురం నుండి బళ్లారి వెళుతున్న కేఎస్ ఆర్టీసీ బస్సు (నంబర్ కేఏ34 ఎఫ్ 1339) వేగంగా ఢీకొంది. ప్రమాదంలో రాజశేఖర్ తీవ్రంగా, ఓబులేసు స్వల్పంగా గాయపడగా గీత సురక్షితంగా బయటపడింది. గాయపడిన వారిని ఆటోలో అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజశేఖర్ మరణించాడు. పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు. కాగా రాజశేఖర్, గీతలకు ఏడాది క్రితమే వివాహం జరిగిందని సమాచారం.

మృతి చెందిన రాజశేఖర్

మున్సిపాలిటీ పరిధిలో అన్యాక్రాంతమైన భూములపై చర్యలు తీసుకోండి

పుట్టపర్తి రూరల్ జులై 02 ప్రభాతవార్త

కమీషన్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో అన్యక్రాంతమైన భూములపై చర్యలు తీసుకోవాలని జనసేన టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు మున్సిపాలిటీ కమీషనర్ అంజయ్యకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పలుచోట్ల దర్జాగా కొందరు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొంటున్నారన్నరు.వాటిపై విచారణ చేయాలని కమీషనర్ ను కోరమన్నారు.అంతేగాక త్వరలోనే ప్రశాంతినిలయం గరు పౌర్ణమి వేడుకలు జరుగుతాయని ఆ వేడుకలుకు వచ్చే దేశవిదేశిభక్తులకు ఇబ్బందులుకలగకుండ వీధిలైట్లు పునరుద్ధరించాలని, డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరచాలని పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.స్పందించిన కమీషనర్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి బోగ్గరం శ్రీనివాసులు,టిడిపి నాయకుడు కౌన్సిలర్ రత్నప్పచౌదరి,జనసేన నాయకులు మారుతి,రాము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

4న దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

గోడ పత్రికలను విడుదల చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు.

పుట్టపర్తి రూరల్ జులై 02 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఈ నెల 4న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.మంగళవారం ఎస్సి సంక్షేమ వసతి గృహంలో ఈ మేరకు గొడ పత్రికలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ పిఒ ఎస్ యు,ఎన్ఎస్ యుఐ జాతీయ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్,నారార్జున ఏఐయు ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లజోడు పవన్.తదితరులు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సి పరిక్షలు నిర్వహించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయాన్నరు.నీట్ పరిక్ష లీకేజ్ కుంభకోకంపై సమగ్ర విచారణ జరిపి దొషులనుకఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బిజెపి కేంద్రప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో కొతలు విధించారని దేశవ్యాప్తంగా 61885 పాఠశాలలు మూపివేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేశారని విమర్శించారు.అప్రజాస్వామ్యంగా విద్యార్థి వ్యతిరేఖ విదానాలను అవలబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసన చేపడుతున్న దేశవ్యాప్తంగా బంద్‌కు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు శివకుమార్,రంజిత్,సాయినాథ్‌రెడ్డి,నరేష్,నవీన్.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా ఫెంక్షన్‌లు పంపిణీ

గోరంట్ల జులై 02 ప్రభాతవార్త

ఫెన్షన్‌లను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

పెనుకొండ ఎమ్మెల్యే రాష్ట్ర బిసి సంక్షేమ మరియు చేనేత శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని నాలుగో వార్డు నందు మంగళవారం రెండవ రోజు హిందూపురం పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి మూజి కోఆప్షన్ మెంబర్ అజంతుల్లా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయడం జరిగింది.ఎన్టీఆర్ కూటమి సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ల కార్యక్రమం విజయవంతంగా అమలు చేస్తూన్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి టిడిపి నాయకులు లబ్దిదారులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బందితో పాటు టిడిపి నాయకులు ఆమనుల్లా,నూర్ మొహమ్మద్, ఫియాజ్ సుబ్బరాయుడు, నాగమణి, సోమశేఖర్,ఫణికుమార్,నిజాం షబ్బీర్ జనసేన వెంకటేష్ రఫిక్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఆశావర్కర్లు విధుల బహిష్కరణ

వినతిపత్రం ఇస్తున్న ఆశావర్కర్లు

గోరంట్ల జులై 02 ప్రభాతవార్త

రెండు నెలలక్రితం ఎంఎల్‌హెచ్‌పి వేదింపులు భరించలేక ఆశవర్కర్ శబరి ఆత్మహత్య చేసుకున్న సంఘటన విధితమే అయితే ఇప్పటివరకు ఆశ వర్కర్‌కు న్యాయం జరగపోవడంతో బుధవారం నుండి గోరంట్ల పిహెచ్సి పరిధిలో ఉన్న ఆశా వర్కర్లు విధులు బహిష్కరించినట్లు సిఐటియు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ తెలిపారు.వారు మాట్లాడుతూ సంఘటన జరిగి రెండు నెలల కావస్తున్న ఎంఎల్‌హెచ్‌పి గౌతమీ పై శాఖపరమైన చర్యలుగాని సస్పెండ్‌చేయడంగాని అధికారులు చొరవ చూపలేదని మానసిక ఆవేదనకు గురిఅయిన న్యాయంకోసం పరితపిస్తున్న ఆశావర్కర్లు భవిష్యత్తులో ఇలాంటి వేధింపులు ఉండకూడదని ఆశా వర్కర్లకు రక్షణ కల్పించాలని సమ్మె చేస్తూ ఉంటామని వారు తెలిపారు.అలాగే ఈ విషయమై డాక్టర్ శృతికి వినతిపత్రం ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలో ఆశా వర్కర్లు యూనియన్ నాయకురాలు మంజులా,ముంతాజ్ శకుంతల శబరి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు స్వర్ణలత మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి కార్మికుల సమస్యలు

మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం, జూలై 2 ప్రభాతవార్త

మున్సిపల్‌శాఖ కార్మికులు సమస్యలను మంగళవారం మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాబాఫకృద్దీన్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విజయవాడలో మంత్రిని కలిసి సన్మానించి సమస్యలను వివరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి దృష్టికి నాయకులు తీసుకెళ్లారు.

కమర్షియల్ కాంప్లెక్స్‌కు సెక్యూరిటీ ఏర్పాటు చేయండి

హిందూపురం, జూలై 2 ప్రభాతవార్త

కమీషనర్‌కు సమస్యలను వివరిస్తున్న దృశ్యం

హిందూపురం మున్సిపాలిటీ న్యూ మార్కెట్ కమర్షియల్ కాంప్లెక్స్‌కు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ రాఘవేంద్ర, జనసేన నాయకుడు నిమ్మకాయల రాము మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో సెక్యూరిటీ లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని అదే విధంగా కాంప్లెక్స్‌లో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న బిజెపి నాయకులు

హిందూపురం టౌన్, జూలై 2 ప్రభాతవార్త

పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ కుటుంబ నాయకుడు రాహుల్‌గాంధీ హిందువుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెవైఎం, బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, బిజెపి నాయకులు అంజన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సునీల్, బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

విరోచనాల వ్యాధిని తక్షణం నియంత్రిద్దాం...

డి.హీరేహాళ్, జూలై 02 ప్రభాతవార్త:

విరోచనాలు నియంత్రణపై అవగాహన ర్యాలీ

గ్రామాల్లో విరోచనాలు రాకుండా ముందు జాగ్రత్తగా నియంత్రణ చర్యలు చేపడతామని మురడి ఎంపిటిసి గంగాధర పిలుపునిచ్చారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో ఆయన సర్పంచ్ గంగప్ప, నాగలాపురం పిహెచ్‌సీ పరిధిలోని ఎంఎల్‌హెచ్‌పి, ఆరోగ్య, ఆశాకార్యకర్తలతో కలిసి స్టాప్ డయేరియా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రసిద్ధి చెందిన మురడి ఆంజినేయస్వామి దేవాలయం ఆవరణం నుండి ర్యాలీ నిర్వహించి చిన్నారుల్లో విరోచనాలు వ్యాధి రాకుండా నియంత్రించే పద్ధతిని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లులకు ఆరోగ్యసిబ్బంది వివరించారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ఇంటింటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ఉపయోగించాల్సిన పద్ధతుల గురించి గృహిణులకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై పాటించాల్సిన పద్ధతులను వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లాలి

వినతి పత్రం అందజేస్తున్న ఏఎన్ఎం ల సంఘం ప్రతినిధులు

గోరంట్ల జులై 02 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో ఏఎన్ఎంల సమస్యలను వెంటనే వెంటనేపరిష్కరించాలని ఏఎన్ఎంల సంఘం ప్రతినిధులు బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు.మంగళవారం ధర్మవరంలోని వైద్య శాఖ మంత్రి కార్యాలయంలో ఏఎన్ఎంల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు తమ సమస్యలను విన్నవించాలని వారు కోరారు.ఈ సందర్భంగా గత 25 సంవత్సరాల నుండి ఏఎన్ఎం వృత్తిలో కొనసాగుతున్నామని,ఏఎన్ఎంగా సబివాలయముల నియమించినందున మాపై కక్ష సాధింపు చర్యలో భాగంగా సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారని మాకువయస్సు మీరి పొయిన కారణంగా బదిలీలు చేయకుండా ఉద్యోగాలు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని వారు మంత్రిని కొరారు.జిల్లా అధ్యక్షుడు శేఖర్ మంత్రి ద్వారా రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడతానని ఆయన హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాజేశ్వరి,రాజశేఖర్‌రెడ్డి,ఏఎన్ఎంలు,వినతి పత్రం అందజేశారు.

పింఛన్ వంద శాతం పంపిణీ మా లక్ష్యం

పింఛన్ డబ్బును అందచేస్తున్న టిడిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, జూలై 2, ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల వంద శాతం పంపిణీ లక్ష్యంగా టిడిపి శ్రేణులు పాల్గొని పింఛన్లు అందచేశారు. మంగళవారం మండలంలో అన్ని పంచాయితీ గ్రామాలలో వివిధ కారణాల కారణంగా పంపిణీ చేయలేక పోయిన పింఛన్లను టిడిపి నాయకులు అధికారుల సహకారంతో అందచేశారు. దూర ప్రాంతాలకు వలసవెళ్లిన వారు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు సకాలంలో రాకపోవడంతో పింఛన్ అందుకోలేక పోయారు. వీరిని గుర్తించి వారి ఇళ్ల వద్దకే వెళ్లి పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తం రూ 7 వేలు అందించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ....ఎన్నికల కోడ్ కారణంగా వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయవద్దని సుప్రీం కోర్టు ఆదేశించడంతో జగన్ అండ్ కో చంద్రబాబు వృద్ధులపై కక్ష్య కట్టాడని విషప్రచారం చేశారన్నారు. ఈ విమర్శలకు తిప్పికొడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల ద్వారా రెండు రోజుల్లోనే వంద శాతం పింఛన్లు పంపిణీ జరిగిందన్నారు. తల్లిదండ్రులు భారం అన్నకున్న నేటి సమాజంలో చంద్రబాబు తమ పెద్ద కుమారుడిలా రూ 7 వేలు అందిచడం పట్ల ప్రజలు అభినందనలు తెలియచేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంజినప్ప, మాజీ కన్వీనర్ రామానాయుడు, టిడిపి నాయకులు ఎస్ అంజిన్‌రెడ్డి, ఇద్దే రఘునాథరెడ్డి, సాంబశివారెడ్డి, జెరిపిటి ప్రసాద్, ఎద్దుల నారాయణరెడ్డి, ఎద్దుల శివారెడ్డి, అనిల్‌కుమార్, జగదీష్, అమీర్‌తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

సమావేశంలో మాట్లాడుతున్న ఓబుల

ఓబుళదేవరచెరువు, జూలై 2, ప్రభాతవార్త

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్‌లో సిఐటియు ఆధ్వర్యంలో విద్యావైజ్ఞానిక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు మాట్లాడుతూ.... కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తోందన్నారు. సుప్రీం కోర్టు తీరు ౨ ఇచ్చినా ప్రభుత్వాలు లెక్కచేయడం లేదన్నారు. పోరాటాల ద్వారా వీటన్నింటినింటిని సాధించుకోవాలన్నారు. మీకు అండగా సిఐటియు ఉంటుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కలి ౨ంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ 26 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కుళ్లాయప్ప, కార్యదర్శి శ్రీరాములు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంగాధర, బాబా, వేమన్నతో పాటు భవన నిర్మాణ కార్మికులు, అంగన్‌వాడీ లీడర్లు, స్వచ్ఛ భారత్ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

- స్పందించాలని ప్రజల వేడుకోలు

ఓబుళదేవరచెరువు, జూలై 2, ప్రభాతవార్త

రహదారిపై నిల్వ ఉన్న మురుగునీరు

మండల పరిధిలోని కొండకమర్ల పంచాయితీ శేషయ్యగారిపల్లి గ్రామంలో రోడ్డుపై వర్షం నీరు నిలిచింది. నెల రోజుల నుండి కుస్తున్న వర్షాలకు రోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో చిన్నపాటికుంటను తలపిస్తోందని ప్రజలు వాపోతున్నారు. గత 25 రోజులుగా రోడ్డుపై నీరు ఉండడంతో వచ్చిపోయే వాహనాలతో ఆ నీరు బురుదనీరుగా మారి దోమలకు ఆవాసంగా మారిందన్నారు. ఈ నీటికుంట ప్రభుత్వ పాఠశాలకు అత్యంత సమీపంలో ఉండడంతో దోమలు విద్యార్థులను కుట్టి ఆనారోగ్యం పాలు చేసు ౨న్నట్లు ప్రజలు తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ విషయమై పాలకులకు, అధికారులకు తెలియచేసినా స్పందిచలేదని ఇప్పటికైనా స్పందించి రోడ్డుపై ఉన్న నీరు తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

తాడిపత్రిరూరల్, జూలై 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి తెలిపారు. కళాశాలలో బిఎ-హిస్టరీ, బికాం-కంప్యూటర్ అప్లికేషన్, బిఎస్‌సి- మ్యాథమెటిక్స్, బొటని కోర్సులు వున్నాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 2 నుండి 10వతేదీ వరకు గడువు వుందన్నారు. అలాగే కళాశాలలను ఎంపిక చేసుకునేందుకు ఈ నెల 11వతేదీ నుండి 15వతేదీ వరకు ఐచ్ఛికాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 19న విద్యార్థులకు కళాశాలలో సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ నెల 22వతేదీలోగా కళాశాలలో చేరాల్సి వుంటుందన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్‌లో తలెత్తే సమస్యలు, సందేహా లను నివృత్తి చేయడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్ప్‌లైన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. మరిన్ని వివరాలకు 9290500488, 98497 77954, 9440266204కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలియచేశారు.

సజావుగా వేలం పాట

నల్లచెరువు, జూలై 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు మంగళవారం దేవాదాయశాఖ ఈఓ సి.రవీంద్రరాజు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో టెంకాయలు, పూజా సామాగ్రి, పూలహారాలు, విడిపూలు, పార్కింగ్ వంటి వాటికి వేలం పాట నిర్వహించారు.వీటి గడువు 05.08.2024 నుండి 03.09.2024 వరకు ఒక నెల పరిమితి మాత్రమే ఉంటుందని ఆలయ ఈఓ తెలిపారు. వేలం పాటలో పాల్గొనేందుకు వివిధ గ్రామాల నుండి తరలివచ్చారు. పూలహారాలు, విడిపూలు విక్రయించుకొనుటకు సూర్యశేఖర్‌రెడ్డి రూ. 68వేల రూపాయలు వేలం పాట పాడి దిక్కించుకున్నారు. అదేవిధంగా పార్కింగ్‌కు గాను వస్పత్ నాయక్ రూ.1,02,000 వేలం పాట పాడి దిక్కించుకున్నారు. టెంకాయలు, పూజా సామాగ్రి విక్రయించుకొనుటకు సరైన వేలం పాట రానందున 09.7.2024 తేదికు వాయిదా వేయడం జరిగిందని ఆలయ ఈఓ తెలిపారు. ఈ వేలం పాటలో మాజీ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, ఉత్తన్న, అర్చకులు, ఆంజి నేయులు దాసు, నాగరాజు, సంజీవ్, రెడ్డెప్ప, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పుట్లూరు, జూలై 2 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో వున్న ఉపాధి కూలీల 8 వారాల వేతనాలను చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి పనులను ఆపరాదని, స్లే స్లిప్పులు ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ చట్టం ద్వారా దాదాపు 2.24 లక్షల మంది ఉపాధి హామీ కూలీలు పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని రాజకీయ కారణాలతో ప్రస్తుతం 25 వేల మంది కూలీలను తగ్గించి ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని సమ్మర్ అలియన్స్ ఎత్తివేయడం రెండు పూటల పని ఆన్‌లైన్ మస్టర్ చేసిన పనులకు వేతనాలు చెల్లించకుండా నెలల తరబడి నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఉపాధి కూలీల కుటుంబసభ్యులకు బీమా సౌకర్యం కల్పించాలని, అడిగిన వారందరికి ఉపాధి పనులను కల్పించాలని, రాజకీయ జోక్యం ఆపాలని, 200 రోజుల పనులకు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, వంద రోజులు పనులు పూర్తి చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా వంద రోజుల ఉపాధి పనులు కల్పించాలని, చేసిన పనులకు వారంలో వేతనాలు చెల్లించాలని, ఉపాధి మేట్లకు పారితోషికం చెల్లించాలని, పనిముట్లు సమ్మర్ అల్వెంట్స్ అదనపు వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని, ఉపాధి హామీ పనులకు బడ్జెట్‌లో రెండు లక్షల కోట్టు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్, సూరి, వ్యవసాయ కార్మిక మండల అధ్యక్షులు టి.పెద్దయ్య, నాయకులు వెంకట్‌చౌదరి, నాగభూషణం, వ్యవపసాయ కూలీలు పాల్గొన్నారు.

సజావుగా సాగిన గ్రామసభ

గ్రామ సభలో మాట్లాడుతున్న పంచాయతీ సెక్రటరీ వసుంధర

నల్లచెరువు, జూలై 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నచివాలయం-1లో పంచాయతీ కార్యదర్శి వసుంధర ఆధ్వర్యంలో గ్రామ సభ నిర వ్హించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వసుందర మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి, పారిశుద్ధ్య, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుబేదా, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరసరుకులు వితరణ

నిత్యావసరసరుకులు అందచేసిన దృశ్యం

అమడగూరు, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి వద్ద వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమానికి అమడగూరుకు చెందిన సర్వేయర్ సురేంద్రబాబు మంగళవారం నిత్యావసరసరుకులు వితరణ చేశారు. అదేవిధంగా అమడగూరుకు చెందిన కెఎస్‌ఆర్టీసి డ్రైవర్ ఇండ్లూరు వెంకటరమణప్ప సతీమణి శాంతమ్మ కుమార్తె పావని 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఆశ్రమంలో అన్నదానంనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి, వృద్ధులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారం

నగదు అందచేస్తున్న దృశ్యం

అమడగూరు, జూలై 2 ప్రభాతవార్త

అమడగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు కెఎస్‌ఆర్టీసి రిటైర్డ్ డ్రైవర్ ఇండ్లురి రమణ దంపతులు తమ కుమార్తె పావని జ్ఞాపకార్థం ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌బాబు ప్రోత్సాహక బహుమతులు అందచేసిన రమణ దంపతులను అభినందించారు. ఇందులో భాగంగా ప్రతిభ చూపిన విద్యార్థులు చందు (590 మార్కులు)కు 5 వేల రూపాయలు, ఆశ (580 మార్కులు)కు 4 వేలు, రితిక (569 మార్కులు)కు 3 వేలు, ఇందు (527 మార్కులు)కు 2 వేలు, హేల్‌ఖాన్ (512 మార్కులు)కు వెయ్యి రూపాయలు, శృతి (512 మార్కులు)కు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జాఫర్, సహదేవరెడ్డి, విజయ్, దేవరరెడ్డి, సాయిసుధా, అనిత, నిర్మల, రామ్మోహన్, ఈశ్వర్, ఖాదర్‌వలి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో వేదపండితులు మృతి

నాగేంద్రశర్మ (ఫైల్‌ఫోటో)

అమడగూరు, జూలై 2 ప్రభాతవార్త

మండలంలోని సీతరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వేదపండితులు నాగేంద్రశర్మ (64) అనారోగ్యంతో బెంగుళూరులో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. నాగేంద్రశర్మ గత 50 సంవత్సరాలుగా ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో గృహప్రవేశాలు, దేవాలయాల ప్రతిష్ఠ, వాస్తుశాస్త్రం ద్వారా పలువురికి సుపరచితులుగా వుండేవారు. ఆయన మృతి పట్ల పలువురు తమ ప్రగాఢసంతాపం తెలిపారు.

వలీమాకు హాజరైన కాలవ భరత్....

కాలవ భరత్‌ను సన్మానిస్తున్న పెద్దలు...

గుమ్మఘట్ట, జూలై 02 ప్రభాతవార్త:

మండల పరిధిలోని భూపసముద్రం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముస్లిం హుస్సేన్‌సాబ్ కుమారిని వలీమాకు మంగళవారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ హాజరైయారు. ఈ సందర్భంగా కాలవ భరత్‌కు మరియు రాయదుర్గం మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతుకు స్థానిక తెదేపా నాయకులు, పెళ్లి పెద్దతు వాలువా వేసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, సత్యనారాయణ, బేలోడు సంజీవ, భూపసముద్రం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా క్యాంటీన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గణేష్ భూమిపూజ

ఇందిరా క్యాంటీన్ కట్టడ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్

బళ్లారి, జూలై02, ప్రభాతవార్త

కంప్లీ పట్టణంతో పాటు కురుగోడులోనూ రెండు ఇందిరా క్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు తమ పనుల నిమిత్తం గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చే ప్రజలకు ఆకలి తీర్చేందుకు ఇందిరా క్యాంటీన్లు ఉపయోగ పడతాయని కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ తెలిపారు. కంప్లీలోని అంబేద్కర్ సర్కిల్ పాత బస్టాండు వద్ద ఇందిరా క్యాంటీన్ కట్టడ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేద ప్రజల కోసం ఇందిరా క్యాంటీన్లను ఆచరణలోకి తీసుకొచ్చారని, రూ.5కే ఉదయం ఉపహారం, రూ.10కే భోజనం ఇందిరా క్యాంటీన్లలో లభిస్తుందని, కడుపునిండా తిని ప్రజలు తమ పనులు చేసుకోవచ్చునని చెప్పారు. త్వరలోనే ఈ కట్టడ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో 37 రోడ్డు వంతెనల నిర్మాణం పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది, మొదటిదశలో 18 వంతెనల నిర్మాణం పనులు ప్రారంభిస్తున్నట్లు, ఇందులో కంప్లీలోని కోట ప్రాంతం నుంచి గంగావతికి రవాణా వ్యవస్థ కల్పించే వంతెనను తుంగభద్ర నదిపై నిర్మించడం జరుగుతుంది. ఇప్పటికే ఆర్థికశాఖ ఆమోదం లభించిందని, పనుల టెండర్ పిలిచి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కంప్లీ పట్టణానికి అనుసంధానమైన అన్ని రోడ్లను అభివృద్ధి పరచడం జరుగుతుందని, కంప్లీ మీదుగా గంగావతి-ధరోజీ రైల్వే బ్రాడ్‌గేజ్ పనులు ప్రారంభించాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్నకు లేఖ రాస్తామని చెప్పారు. ఈ సందర్భంలో కంప్లీ తహసీల్దార్ శివరాజ్, కంప్లీ పురసభ ముఖ్యాధికారి కె.దుర్గన్న, కంప్లీ స్టేసన్ సీఐ కె.బి.వాసుకుమార్, పురసభ సభ్యులు వీరాంజనేయులు, జి.సుశీలమ్మ, కాంగ్రెస్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, నాయకులు పి.నారాయణప్ప, అబీబ్‌రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కూలీ కార్మికుల ప్రతిఘటన

కగ్గల్లు గ్రామంలో ప్రతిఘటన చేస్తున్న కూలీ కార్మికులు

బళ్లారి, జూలై02, ప్రభాతవార్త

తాలూకాలోని డి.కగ్గల్లు గ్రామానికి చెందిన వందలాది మంది కూలీ కార్మికులకు కుటుంబానికి 100 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేకేఎంఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది కూలీ కార్మికులు చానాళ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ప్రతిఘటన చేపట్టారు. ఉద్యోగఖాత్రి యోజన కింద మానవ పనిదినాలను పెంచకుండా కేవలం 45 రోజులకు మాత్రమే పనిదినాలు కల్పిస్తుండడంతో తమ జీవనం కష్టతరమవుతున్నదని, కూలీ పనిదినాలను వంద రోజులకు పెంచాలని గ్రామ పంచాయతీ పీడీఓ అధికారికి అందజేసిన వినతి పత్రంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో ఏఐకేకేఎంఎస్, రైతు సంఘం జిల్లాధ్యక్షుడు గోవింద్, జిల్లా కార్యదర్శి గురళ్లి రాజా, సభ్యుడు శివరాజ్, రైతులు తిమ్మప్ప, అశోక్, దొడ్డబసప్ప, బసప్ప, నాగరాజ్, అంబన్న, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల విస్తరణ

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బెంగళూరు మాణిక్యప్రానిహీలింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ నందన్

బళ్లారి, జూలై02, ప్రభాతవార్త

తాలూకాలోని బెణకల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల వితరణ కార్యక్రమం జరిగింది. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న అందరి విద్యార్థులకు సుమారు రూ.3 లక్షల వ్యయంతో మాణిక్యప్రానీహీలింగ్ సెంటర్ బెంగళూరు సంస్థ తరపున మేనేజింగ్ డైరెక్టర్ నందన్ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. తమ సంస్థ ఆర్థికంగా వెనకబడిన గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు, ఈ క్రమంలో ఈసారి బెణకల్ గ్రామంలోని పిల్లలకు నోటు పుస్తకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. బెంగళూరు నుంచి నోటు పుస్తకాలను బెణకల్ పాఠశాల పిల్లలకు చేర్చడంలో జీపీటీ ఉపాధ్యాయురాలు సుమలత, స్నేహితుడు విలాస్‌కుమార్ సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, మృత్యుంజయ, పాఠశాల ఎస్‌డీఎంసీ అధ్యక్షుడు గంగాధర్, సింధవాళ ప్రభుత్వ పాఠశాల టీచర్లు బసప్ప, గెస్ట్ టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంలో నందన్, అతని బృందానికి పాఠశాల తరపున టీచర్లు శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని శాఖల సహకారంతో ధర్మవరం నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చి దిద్దడం జరుగుతుంది

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్, జులై 2 ప్రభాతవార్త

అన్ని శాఖల సహకారంతో ధర్మవరం నియోజకవర్గాన్ని ఆదర్శంతమైన నియోజకవర్గంగా తీర్చి దిద్దడానికి నా వంతు కృషి చేస్తానని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళశారం ధర్మవరం ఆర్డిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి చేపట్టవలసిన కార్యచరణ ప్రణాళికలపై సంబంధిత జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్డిఓ వంశీ కృష్ణ, మున్సిపాలిటీ కమిషనర్ రామ్‌కుమార్ డిఇఓ మీనా, డిఎంహెచ్‌ఓ డాక్టర్ మంజువాణి, విద్యుత్‌శాఖ ఎస్సీ ఈఎం సుధాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, ఆర్ అండ్‌బి అధికారి తదితరులు పాల్గొన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమీక్షకు హాజరయ్యారు. శాఖల వారీగా నియోజకవర్గంలో ఉన్న స్థితిగతులను మంత్రికి విద్య, వైద్య, న ఆడునేడు, అమృత, విద్యుత్‌శాఖ, ఇరిగేషన్ శాఖ, తాగునీటి సమస్యపై పంచాయితీ రాజ్‌శాఖ అధికారులు వివరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దాదాపు 6వేల మంది అంగవైకల్యంతో బాధపడుతూ ఉన్నారని, నియోజకవర్గంలో పూర్తిగా పక్షవాతం నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అందుకు దీర్ఘ ప్రణాళికలు చేపట్టాలని జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. ఈ నెల 9, 10, 11 తేదీలలో మరల సంబంధిత శాఖ అధికారులతో నియోజకవర్గ అభివృద్ధి కొరకు సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నుంచి నియోజకవర్గ వచ్చిన నిధులు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారు. సమగ్ర నివేదికలు రాబోయే సమీక్ష సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. బత్తలపల్లి మండలంలో డి చెర్లోపల్లి అనే గ్రామంలో కేంద్ర ప్రభుత్వంచే 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు మంజూరు చేస్తే కేవలం ఆ గ్రామానికి 2693 రూపాయలు ఖర్చు పె ట్టడం జరిగిందని వాపోయారు. అధికారులందరూ సామాజిక బాధ్యతగా పని చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో నేతన్నలు ఎక్కువగా ఉన్నారని వారిని అభివృద్ధి చేయడానికి కేంద్రం ను ంచి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడానికి నా వంతు కృషిచేస్తానని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ౨ టెక్స్‌టైల్ ఏడి రమేష్‌బాబు, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, ధర్మవరం అర్బన్, మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీచార్జ్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ కోళూరు గ్రామస్తుల ప్రతిఘటన

బళ్లారి, జూలై02, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వపు ట్రాయ్ (టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) సంస్థ ప్రయివేట్ మొబైల్ నెట్‌వర్క్ కంపెనీలకు తలొగ్గి హుటాహుటిన రీచార్జ్ ధరలు పెంచిన చర్యను ఖండిస్తూ ఏఐడీవైఓ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాలోని కోళూరు గ్రామంలో పెంచిన ధరల ప్రతులను తగలబెట్టడం ద్వారా ప్రతిఘటన చేపట్టారు. జిల్లాధ్యక్షుడు ఎ.పంపాపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వపు ఈ చర్య సార్వజనికులపై గాయం మీద కారం చల్లిన చందంగా ఉన్నదని, ఎన్నికల సందర్భంలో పెట్టుబడిదారుల నుంచి నిధులు పొందిన రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పరంగా విధానాలు తీసుకురావడానికి ఇది సాక్ష్యమని ఆరోపించారు. దేశంలో దారిద్ర్యం, పేదరికం, నిరుద్యోగం, అవినీతి, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల లాంటి సమస్యలు తీవ్రంగా ఉండి, భీతి చెందుతున్న ప్రజలకు అత్యావశ్యకంగా ఉన్న మొబైల్ ఫోన్‌ల రీచార్జ్ ధరలు కూడా పెంచి పట్టపగలు ప్రజల జేబులకు కత్తెర వేసే విధానాలు ఇవి అని చెప్పారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పెంచిన రీచార్జ్ ధరలను తగ్గించి సార్వజనికుల్ని ఆదుకోవాలని జిల్లా కార్యదర్శి జగదీష్ నేమకల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో ఏఐడీవైఓకు చెందిన బసవన్నగౌడ, పంపన్నగౌడ, విరుపాక్ష, కొట్రేష్‌స్వామి, బసవరాజస్వామి, మహేష్, శివయ్య, అనిల్‌గౌడ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా ఆసుపత్రి కాదు రెఫరల్ ఆసుపత్రి..!

- రోగం ఏదైనా సరే డాక్టర్ చెప్పిన ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సిందే

-వైద్యులు, సిబ్బంది ఇష్టారాజ్యం -ప్రాణాలు పోతున్నా పట్టించుకోని వైనం

- ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో ఆసుపత్రి గాడిలోకి వచ్చేనా

హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రి

హిందూపురం టౌన్, జూలై 2 ప్రభాతవార్త

ఇది జిల్లా ఆసుపత్రి కాదు రెఫరల్ ఆసుపత్రిగా మారింది. ఇక్కడకు ప్రజలు ఏ రోగంతో ప్రభుత్వాసుపత్రికి వచ్చినా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సిందే. ప్రభుత్వ పెద్దాసుపత్రి కదా నాణ్యమైన వైద్యం అందుతుందని ప్రజలు నమ్మకంతో వెళితే అక్కడ వైద్యులు రోగిని పరీక్షించిన తరువాత వైద్యుడికి సంబంధించిన ప్రైవేటు ఆసుపత్రికి రెఫర్ చేస్తారు. లేదు అయ్యా మేము అంత డబ్బు పెట్టుకోలేము ఇక్కడే

దేశ వ్యాప్తంగా జులై 4వ తేదిన విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయండి

- నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమేరద్దు చేయాలి - విద్యా సంఘాల ఆధ్వర్యంలో అనంతపురంలో పత్రికా సమావేశంలో నాయకులు

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

నీట్ పరీక్ష ఫలితాలపై సుప్రీం కోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, నీట్ పరీక్షను రద్దు చేసి ఎన్టీఏ ఏజెన్సీ సంస్థను రద్దు చేయాలని జులై 4వ తేది దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు అనంతపురం నగరంలో గణేనాయక్ భవన్లట ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదరిర్శి పరమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి, ఎస్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ బిసిఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్ పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఆలం, విఎస్ఐవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్కుమార్, ఆర్ఎస్విఎఫ్ జిల్లా నాయకులు భీమేష్ మాట్లాడుతూ.. జులై 4వ తేదిన జరిగే దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన నీట్ పరీక్ష ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్‌కి సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తున్నాదని అన్నారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడి కల్ విద్యార్థులక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు రమణయ్య, గిరి భీమేష్, చందు, సూ ర్య, సోము, ఓబులేష్, ప్రతిభా భారతి మంజునాథ్, ఉమా మహేష్, వంశీ భీమేష్, సోము చంద్ర, హర్ష సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతను చాటుతున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలి

- కాపు సంఘం జిల్లా అధ్యక్షులు కాశెట్టి సంజీవరాయుడు

అనంతపురం కల్చరల్, జులై 2 ప్రభాతవార్త

రాష్ట్ర ముక్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త్వరలో ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో జ నసేన నాయకులకు, వీర మహిళలకు సముచిత స్తానం కల్పించాలని అనంతపురం జిల్లా కాపు బలిజ సంక్షేమ స ంఘం ఆధ్వర్యంలో కాశెట్టి సంబువరాయుడు కోరారు. మంగళశారం నగరంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వ పరిపాలన వ్యవహారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు తీసుకుం టున్న నిర్ణయాలు శుభ పరిణా మమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో తోపాటు డిప్యూటీ సీఎం ఫోటో ఉంచాలనడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇన్నాళ్లకు బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కినందుకు కాపు జాతి సంతోషం వ్యక్తం చేస్తోందన్నారు. ఇదిలా ఉండగా కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాల చిరకాల కోరికైన 5 శాతం వెనుకబడిన తరగతుల రిజర్వే షన్లు (బిసి రిజర్వేషన్) కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కావున దీనిని త్వరిత గతిన చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో పేరూరు శ్రీనివాసులు, వెన్నెల కృష్ణ, బండమీదపల్లి గో పాల్, జనసేన అనంతపురం నగ ర ఉపాధ్యక్షులు గ్రంథి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారా యణ, జనసేన నాయకులు తోట ప్రకాష్, మనేరి సురేష్, రామాం జినే యులు, మధు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాపు సంఘం నేతలు

చెట్లను మనం కాపాడితే.. మనల్ని అవి కాపాడుతాయి

- బిజెపి జిల్లా ప్రోగ్రామ్ సెల్ కన్వీనర్ చెన్న రంగనాయకులు

శింగనమల, జులై 2 ప్రభాతవార్త

చెట్లను మనం కాపడితే.. మనల్ని అవి కాపడుతాయని బిజెపి జిల్లా ప్రోగ్రామ్ సెల్ కన్వీనర్ చెన్న రంగనాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేం ద్రమోదీ పర్యవరణ పరిరక్షణ పిలుపు మేరకు జిల్లా పరిషత్ ప్రైమరీ స్కూ ల్‌లో అమ్మకోసం చెట్టు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ జీవన శైలిలో వచ్చిన అనేక మార్పులతో నానాటికి పరిశ్రమల నుంచి, వాహనాల ఇందనాల నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల భూతాపం పెరిగి ప్రకృతి సమతుల్యం దెబ్బతిని అనేక మార్పులకు లోనై సరైన వర్షపాతం నమోదు కాకుండా పోతో ందన్నారు. మానవాళికి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. భావి తరాలకు ఇటు వంటి సమ స్యను తగ్గించడానికి మనవంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్య వరణ పరిరక్షణకు కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు కుంచెపు గంగాధర్, నార్పల మండల అధ్యక్షులు కాశీ విశ్వ నాథ్, శింగనమల మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసిం హారెడ్డి, బి.వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న బిజెపి నేతలు

మందకృష్ణ మాదిగ కృషి మరువలేనిది - పెన్షన్ పెంపుపై వికలాంగుల సంబరాలు

పామిడి, జులై 02 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయంలో ముఖ్య భూమికను పోషించిన ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకు అహ ర్నిశలు శ్రమిస్తూ మాదిగల అభు య్యన్నతికి చేస్తున్న కృషి మరువలేదని ఆసం ఘం సీనియర్ నాయకులు కుమారస్వామి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను రూ.3 వేల నుండి రూ.6 వేలకు పెంచటం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ప్లెక్సీ కి క్షీరాభిషేఖం చేసి సంబరాలను జరుపుకున్నారు. మందకృష్ణ ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి విజయానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు ఎనలేని కృషి చేశా రన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌లతో మందకృష్ణ మాదిగ జరిపిన చర్చల ఫలితమే వికలాంగుల పెన్షన్‌ను ప్రభుత్వం రెం దురెట్లు పెంచటం జరిగిందన్నా రు. పెన్షన్ పెంచటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన వికలాంగులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అ ధ్యక్షులు మునగల నల్లప్ప, సీనియర్ నాయకులు లాలెప్ప, ఎద్దులపల్లి శివ, ము నగల వెంకటేష్, జనసేనపార్టీ నాయకులు సూర్య నారాయణ, బిజేపి నాయ కులు రాజశేఖర్, వికలాంగుల సంఘం అధ్యక్షులు రాఘవాచారి, శివన్న, ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

.చంద్రబాబు, పవన్‌కళ్యాన్, మందకృష్ణ పెక్సీకి క్షీరాభిశేఖం చేస్తున్న దృశ్యం

డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- తరిమెల వైద్యాధికారి శంకర్ నాయక్

శింగనమల, జులై 2 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఆశావర్కర్లు డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తరిమెల వైద్యాధికారి శంకర్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఆశా డే సందర్భంగా మండల పరిధిలోని తరిమెల ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓఆర్ఎస్ జింకు మాత్రల ఆవస్యకతల గురించి వైద్య సిబ్బంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ప్రతి గృహాన్ని సందర్శించి పిల్లలకు రెండు ఓఆర్ఎస్ పాకెట్లు ముందు జాగ్రత్తగా ఇవ్వాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ జ్వరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి తప్పనిసరిగా ప్రైడే డ్రైడే ప్రతి గ్రామంలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అశ్వర్థ, నాగమ్మ, ఎఎన్ఎంలు, హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆశావ ర్కర్లు

ఉపాధి హామీ వేతనాలు చెల్లించండి

శింగనమల, జులై 2 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలకు 8 వారాల వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ మంగళవారం మ ండల కేంద్రమైన ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బివి. రమణకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన పత్రికా సమా వేశంలో మాట్లాడుతూ.. కూలీకి వెళ్తేనే కుటుంబం జరిగే రోజు నేడు కూలీ లకు వేతనాలు చెల్లించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని, వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించి ఉపాధి కూలీల కుటుంబ సభ్యులకు భీమా సౌకర్యం కల్పించాలని, 100 రో జులు పూర్తి చేసిన వారికి అదనంగా 100 రోజులు పనులను కేటాయించాలన్నారు. పనిముట్లు, సమ్మర్ అలవెన్స్, అదనపు వేతనాలు, రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించా లన్నా రు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సుంకన్న, రమణారెడ్డి, పుష్పరాజు, రామాంజినేయులు, ఎరిస్వామి, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నేతలు

జిల్లాలో మొదటి స్థానం సాధించిన శింగనమల

శింగనమల, జులై 2 ప్రభాతవార్త

సోమ, మంగళవారం మండల వ్యాప్తంగా పంపిణీ చేసిన సామాజిక పింఛన్ల పంపిణీలో జిల్లాలోనే శింగన మల మండలం 99.42 శాతం సాధించి మొదటి సాధనం సాధించిందని ఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పింఛన్లు సజావుగా పంపిణీ చేసినందుకు కృషి చేసిన అధికారులను అభినందిస్తున్నట్లు తెలిపారు.

బివి.రమణ

అవోపా ఆధ్వర్యంలో డాక్టర్ల డే కార్యక్రమం

అనంతపురం, జులై 2 ప్రభాతవార్త బ్యూరో

అవోపా, అనంతపురం ఆధ్వర్యంలో డాక్టర్ డే సందర్భంగా 22 మంది ఆర్య వైశ్య డాక్టర్స్‌ను అభినందిస్తూ మంగళవారం జరిగిన ఒక సన్మాన కార్యక్రమంలో దాదాపు 10 మంది డాక్టర్లు హాజరై సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.సుకుమార్ ఫ్యామిలీ, డాక్టర్ రామలింగయ్య ఫ్యామిలీ, కృష్ణం డెంటల్ ఆసుపత్రి ఫ్యామిలీ, సూపర్ స్పెషాలిటీ డాక్టర్ సుబ్రహ్మణ్యం ఫ్యామిలీతో పాల్గొన్నారు. ఎప్పుడు చాలా బిజీగా ఉండే 10 మంది డాక్టర్లు 3 గంటలపాటు అవోపా హాల్‌లో గడపడం, అవోపా చేపట్టే కార్యక్రమాలకు తమ సహకారం అంది స్తామని తె లియజేయడం జిల్లా అవోపా, పట్టణ అవోప, మహిళా అవోపా విభాగాల సేవను అభినందించడం గర్వకారణం అని నిర్వహకులు సమావేశంలో అభిప్రాయ పడ్డారు.

డాక్టర్ల డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ క ళాశాలలో డిగ్రీ అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ముందుగా తమ వివరాలను ఆన్లఐన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం బుధవారం నుంచి కళాశాలలో ప్రత్యేక వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు కళాశాలకు వచ్చి మీ వివరాలను ఆయా విభాగాలలో నమోదు చేసుకోవచ్చని, ఇందుకోసం అధ్యాఎ కులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. 11వ తేది నుంచి 15వ తేది వరకు మీకు నిచ్చన కోర్సులను ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. బిఎ, బిఎస్సి, బీకాంలో అనేక కోర్సులకు అడ్మిషన్లు ఉంటాయని చెప్పారు. పూర్తి వివరాలను కళాశాలలో తెలుసుకోవాలని సూచించారు.

ఓపెన్ IO, ఇంటర్ పరీక్షల రీ వెరిఫికేషన్‌కు అవకాశం

అనంతపురం న్యూటౌన్, జులై 1 ప్రభాతవార్త

సార్వత్రిక విద్యాపీఠం 10, ఇంటర్మీడియెట్ జూన్-2024లో జరిగిన సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు జులై 1న విడుదల చేశారు. 10లో మొత్తం 409 మంది హాజరు కాగా 71.15 శాతంతో 291 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఇంటర్మీడియెట్‌లో మొత్తం 928 మంది హాజరు కాగా 70.58 శాతంతో 655 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ రెండు రాష్ట్రం స్థాయిలో 26గాను 13వ స్థానంలో రావడం జరిగింది. ఫలితాలు వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలకు సంబంధించి అభ్యర్థులు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ జవాబు పర్తం జిరాక్స్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చును. జవాబు పత్రం రీ కౌంటింగ్ 10వ తరగతికి 200 (ఒక సబ్జెక్టుకు) ఇంటర్‌కు 200 ఫీజు చెల్లింపు జులై 2 న ఉంచి 13వ తేది వరకు ఉంటుంది. రీ వెరిఫికేషన్ (జవాబు పత్రం జిరాక్స్ కొరకు) రూ.1000 ఒక సబ్జెక్టుకు, ఇంటర్ 1000 ఒక సబ్జెక్టుకు చెల్లించాల్సి ఉంటుంది. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన గెట్‌వే లింకు ద్వారా ఫీజు చెల్లించవలెనని తెలిపారు.

నిజాయితీ అధికారి బదిలీ

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ ఎస్.మధుసూధన్‌రావును రాష్ట్ర కార్యాలయానికి (డిప్యూటేషన్) మీద బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమ వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇంకా ఎవరికీ అప్పగించలేదు. జెడి రెండు రోజులు సెలవుపై వెళ్లారు. బుధవారం విధులకు హాజరు కానున్నారు. అయితే జెడిని జిల్లా కలెక్టర్ రిలీవ్ చేయాల్సి ఉంది. జెడి జిల్లాలో కొన్ని నెలలే పని చేసినప్పటికీ చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. నిత్యం హాస్టల్స్ తనిఖీలు చేస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారు. అంతేకాకుండా 10వ తరగతి విద్యార్థులు పాస్ కావడానికి ఆయన స్వయంగా పలు మార్లు హాస్టల్ విద్యార్థులకు గణితం బోధించడం జరిగింది. స్వయంగా ప్రశ్న పత్రాలు తయారు చేసి స్లిప్ టెస్ట్‌లు నిర్వహించడం జరిగింది. ఆయన చొరవ వలన గతంలో ఎన్డఊ లేని విధంగా పది ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగింది. కార్యాలయం ఉద్యోగు లతోను, వార్డెన్‌లతోను, సిబ్బందితో కలసి మెలి సి ఉంటూ వారి సమస్యలను తెలుసు కుంటూ తన పరపిధిలో ఉన్న సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తూ మంచి పేరు తెచ్చుకో వడం జరిగింది. తాను పని చేసిన నాటి నుంచి నేటి వరకు నీతి నిజాయితీగా పని చేశారు. ఇలా ంటి నీతి నిజాయితీ అధికారిని బదిలీ చేయడంతో ఆ శాఖ ఉద్యోగులు, వార్డెన్లు, సిబ్బంది ఆవేదన చెందుతున్నారు.

సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ ఎస్.మధుసూధన్‌రావు

మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన వేణుగోపాల్,రఘు

అనంతపురం రూరల్, జూలై 02 ప్రభాతవార్త:

రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మల ను అనంత రూరల్ మండల మాజీ జెడ్పిటిసి మేకల వేణు గోపాల్,టిడిపి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి పాము రాయి రఘులు మంగళవారం మర్యా పుర్వకంగా కలసి పుష్ప గుచ్చాం అందించి శుభాకాంక్షలు తెలియజేసి రూరల్ మండల అభివృద్ధికి తమవంతు సహయ సహకారాలు అందించి మండలంను అన్నివిధాలుగా ముందుకు నడిపించాలని వారిని కోరారు.

శుభా కాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

జిల్లాకు 1629 మెట్రీక్ టన్నుల ఎరువులు వచ్చాయి - ఏడిఏ రవి

అనంతపురం రూరల్, జూలై02ప్రభాతవార్త:

అనంత జిల్లాకు ఇప్కో కంపెనీకి చెందిన 1629 మెట్రీక్ టన్నుల రసాయన ఎరువులు రైలు ద్వారా జిల్లాకు చేరాయని అనంత డివిజన్ వ్యవసాయశాఖ ఏడిఏ రవి తెలిపారు. ఇందులో డిఏపి 1110 మెట్రీక్ టన్నులు,20.20.013 రకం కాంప్లెక్స్ ఎరువులు 519 మెట్రీక్ టన్నులు వచ్చాయని వీటిని రైతులకు ప్రైవేట్ డీలర్లతోను,అదే విధంగా ఏపి మార్క్ ఫెడ్క ఎరువులు సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

ఏడిఏ రవి

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా చంద్రబాబునాయుడు

శింగనమల, జులై 2 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టగానే పింఛన్లను 3వేల నుంచి 4వేలకు పెంచి, అదనపు మూడు నెలల పింఛన్ కలిపి 7 వేలు అందించడం జరిగిందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగిందని, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సి.వెంకటేష్, నాగముని, సత్తి, అక్బర్, రాజశేఖర్, జడేజా, ప్రకాష్, పాపన్న, బి.శంకర్, అంజి, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మంత్రి సత్యకుమార్‌ను కలిసిన అపుస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జులై 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అపుస్ తరుపున వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి స్వామి వివేకానంద చిత్రపటం ఇచ్చి అభినందనలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా వివిధ ఉపాధ్యాయ సమస్యల మీద మంత్రికి విన్నవించారు. జీవో నెంబర్ 57 ప్రకారం 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అదే విధంగా సిపిఎస్‌ష రద్దు చేయాలని, పాఠశాల విద్యను నిర్వీర్యం చేసిన 117 జిఒను రద్దు చేయాలి తదితర డిమాండ్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సలహాదారులు వెకంటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బి.రాజేంద్రప్రసాద్, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, కోశాధికారి రాఘవేంద్ర, గుప్తా, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, నరసహరి, దొనస్వామి, వరదరాజులు, రమేష్, విజయభాస్కర్, సీనియర్ నాయకులు భాస్కరయ్య, ఉమామహేశ్వర తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రికి స్వామి వివేకానంద చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

ఇచ్చిన మాటను నెరవేర్చిన నేత సిఎం చంద్రబాబు నాయుడు

- ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు.రమణ.

అనంతపురం రూరల్, జూలై_02 ప్రభాతవార్త:

మాటతప్పని మడమతిప్పని నేతగా సిఎం నారా చంద్రబాబు నాయుడు ఫించన్‌దారులకు ఇచ్చిన మాటను నెరవేర్చడం జరిగిందని ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు. రమణ తెలిపారు. మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఫెన్షన్‌దారులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన సిఎం,డిప్యూటీ సిఎం చిత్రపట్టాలకు ముందుగా పాలాభిషేకం చేసి అనంతరం కురుకుంట,చిన్నంపల్లి పంచాయితీలోని రమణ కోట్టాల్లోని ఫించన్‌దారులకు పెంచిన పెన్షన్లను పంపిణీ చేశారు. నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని అవ్వతాతలకు 3వేలఫించన్‌ను 4 వేలుకు పెంచడంతో పాటు ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబందించిన మూడు నెలల ఫించ్‌ను 3 వేలు కలిపి మొత్తం 7 వేలు అందించడం జరుగుతుందని హమి ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హమీమేరకు ఫించన్‌దారులకు 7 వేలు ఫించన్‌ను అందించి మాటతప్పని మడమతిప్పని నేతగా సిఎం నారా చంద్రబాబునాయుడు నిలవడం జరిగిందన్నారు.

పెన్షన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

మంత్రి సత్యకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

అనంతపురం రూరల్, జులై 02 ప్రభాతవార్త:

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగ రాజు ఆధ్వర్యంలో పాస్టర్లు మార్క్, ఆనం ద్,మనష్షే, జీవన్ బాబు, రూపస్‌కుమార్, జహం గీర్ జాషువా,లాబాను సుధాకర్, సాల్మ న్, అబ్రహం, వైపి. బాబులు మర్యా పుర్వకంగా కలసి పుష్ప గుచ్చాం అంది ంచి శుభాకాంక్షలు తెలియజేశా రు. అనంతరం రెడ్డివారి నెహెమ్యా నాగరాజు పుట్టినరోజు సందర్భంగా సిండికేట్‌నగర్‌లో గల యేసుకృపా మందిరంలో పాస్టర్స్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజుకు పుష్పగుచ్చాం అందజేసి శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నవీన్‌కుమార్,పాస్టర్ లీనా డేబోరా,సిస్టర్ రాణీ ఎలిషా,బ్రదర్ రాజా,బ్రదర్ ద్వారక,బ్రదర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పాస్టర్స్

పరిసరాల పరిశుబ్రత పాటిస్తే ఆరోగ్యం సురక్షితం

బుక్కరాయసముద్రం జూలై 2 ప్రభాతవార్త

పరిసరాల పరిశుబ్రత పాటిస్తే ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని వైద్యాధి కారి స్వాతిలక్ష్మి అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్ల డుతూ జూలై 1వ తేదినుండి ఆగస్టు 31 వరకు స్టాఫ్ డయేరియా కార్యక్రమం ఉంటుందన్నారు. వాటితోపాటు జూలై 1 నుండి 31 వరకు డెంగ్యూ మాసు త్సవాలు నిర్వహించాలన్నారు. ముఖ్య ంగ 5 సంవత్సరాల పిల్లలు డయో రియాకు ఎక్కువగా గురిఅగు చున్నారు. డయేరియా వలన 5.8% మరణాలకు దారితీ స్తున్నది.డయే రియా అనగా రోజుకు మూడు అంతకన్నా ఎక్కువ సార్లు మలం తోపాటు నీటిశాతం ఎక్కువగా విరేచనాలు కావడంతో పిల్లలు వ్యాధికి గురికాకుండా జాగ్రతలు తీసుకోవాలి. పరిస రాలతోపాటు తాగునీరు శుబ్రంగా ఉండాలి, పిల్లలు,తల్లులు భోజనానికి ముందు మల విసర్జన తర్వాత, భోజనానికి ముందు సబ్బుతో చేతులను 2 నిమిషాలపాటు శుబ్రంగా కడుక్కోవాలి, కలుషిత ఆహారం తీసుకోకూ డదు,ఎల్లప్పుడు మరుగుదొడ్లనే వాడుకోవాలి బహిరంగ మళవిసర్జన చేయకూ డదన్నారు.రోటా వైరస్ తట్టు టీకాలు ఇప్పించాలి వాటితోపాటు విటమిన్ ఏ ద్రావణం తప్పకుండా 9 మోతాదులు ఇప్పించాలి.6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే తాపించాలి,విరేచనాలు అయితే తప్పకుండా ఓఆర్ ఎస్ తాగించాలి వాటితో పాటు జింక్ మాత్రలు 14 రోజులు వాడాలి.ప్రమాదకర లక్షణాలు తల్లిపాలు తాగక పోవడం,ప్రతీది వాంతి చేసు కోవడం,తీవ్రమైన నిర్జలీకారణం